రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బల్మూరు, ఆగస్టు 12 : రాష్ట్రంలో రైతులను అన్నివిధాల రాజులుగా చేయడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్ని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని గట్టుతుమ్మెన్ గేట్ సమీపంలో రామన్‌పాడు పంప్‌హౌస్ నుంచి సాగునీటి మోటర్లను అన్ చేసి ప్రారంభించారు. ప్రతి ఎకరాకూ సాగునీరు, అలాగే ప్రజలకు మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు అందజేస్తామన్నారు. అనంతరం మండలంలోని కొండనాగుల సింగిల్ విండో కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. మండలంలో రైతులకు రుణమాఫీ ద్వారా రూ.23కోట్లు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో డీఈ హేమలత, సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌గౌడ్, శ్రీపతిరావు, అరుణ, అశోక్, నర్సింగ్‌రావు, కాశన్నయాద్, మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, చంద్రమోహన్, ఏఈలు ఉన్నారు.

నూతన బస్సు ప్రారంభం

అచ్చంపేటటౌన్, ఆగస్టు 12 : అచ్చంపేటలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో నూతన బస్సును ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ మండలం బీకే లక్ష్మాపూర్ గ్రామానికి ప్రతి రోజు బస్సును నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ ప్రయాణం మరింత సురక్షితంగా ఉండాలని బస్సును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

వారం రోజుల్లో పరిష్కరించాలి

- జిల్లా అధికారులు ప్రతివారం ఓ పాఠశాలను తనిఖీ చేయాలి
- విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి
- కలెక్టర్ సంతోష్ ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 12 : ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లాస్థాయి అధికారులందరూ ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను పర్యవేక్షించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి వారం రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. కలెక్టరేట్ సమావేశపు హాల్‌లో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుంచి కూడా జిల్లాకు సంబంధించిన దరఖాస్తులు 401 వచ్చినట్లు అందులో 394 దరఖాస్తులు ఇప్పటి వరకు పరిష్కారం కాగా 7 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాస్థాయి ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు చెందిన 149 దరఖాస్తులకు గానూ 52 పరిష్కారం కాగా 97 ప్రజావాణి దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి 213 దరఖాస్తులు రాగా 160దరఖాస్తులను ఇప్పటి వరకు పరిష్కరించగా ఇంకా 53 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా సమీక్షించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అందజేసిన దరఖాస్తుదారుడికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైనదని, అన్ని శాఖల అధికారులు నిర్దేశిత సమయానికి హాజరు కావాలని తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు రానున్న వారంలో పరిష్కరించాలని పెండింగ్ ఉండకూడదన్నారు. జిల్లాస్థాయి అధికారులు అన్ని ప్రభుత్వ గురుకుల, రెసిడెన్షియల్, ఇతర పాఠశాలలను తనిఖీ చేసి సమస్యలు ఉంటే సరిదిద్దాలన్నారు. స్టోర్‌రూంల్లో నిల్వ ఉన్న వంట వస్తువులు, ఇతర సామగ్రిని పరిశీలించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డీఆర్డీఏ పీడీ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి రమేశ్

వంగూరు, ఆగస్టు 12 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా పశు వైద్యాధికారి, డెవలప్‌మెంట్ ప్రత్యేకాధికారి రమేశ్ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో సోమవారం ప్రత్యేకాధికారి రమేశ్ అధ్యక్షతన వివిధ శాఖల మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామంలో చేపట్టే రోడ్డు వెడల్పు, అండర్‌గ్రౌండ్ పనులతోపాటు ఇతర పనులను వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలో తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, అధికారులు ఉన్నారు.

చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 12 : చెడు వ్యసనాలకు విద్యార్థులు బానిసలు కావొద్దని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్ గౌతమి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ సునీత, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ శ్వేత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని నిర్మించాలి

- బీఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి దాసు

కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

కొల్లాపూర్, ఆగస్టు 12 : పట్టణ కేంద్రంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ప్రభుత్వం వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని బీఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి బీ.దాసు ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. కళాశాలలో కనీస మౌలిక సౌకర్యాలు లేవని, కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు మొలిశాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.

వాటర్‌ట్యాంక్‌ల వితరణ

తాడూరు, ఆగస్టు 12 : మండలంలోని మేడిపూర్ ఉన్నత పాఠశాలకు నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 500 లీటర్ల మూడు వాటర్‌ట్యాంక్‌లను సోమవారం అందజేసినట్లు క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు వాటర్‌ట్యాంక్‌ను అందజేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాధారెడ్డి, కార్యదర్శి లక్ష్మి, మాజీ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్, రమేశ్, సురేశ్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

వెల్దండ, ఆగస్టు 12 : విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రేష్ఠ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్యాంపూరి సుష్మారవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాచూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రేష్ఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రాఘువేందర్‌రెడ్డి, నాయకులు హనుమంత్‌రెడ్డి, వెంకటయ్య, జంగయ్య, తాజోద్దీన్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పోచమ్మ బోనాలు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 12 : అచ్చంపేట పట్టణం సోయినగర్‌లోని పోచమ్మ బోనాల పండుగను మంగళవారం నిర్వహించనున్నట్లు భ్రమరాంబ దేవస్థాన అధ్యక్షుడు పోకల శ్రీధర్ తెలిపారు. సోమవారం భ్రమరాంబ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా ఆలయాన్ని ఆలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 12 : కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, ఉపన్యాసం, పాటల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు. ఆగస్టు 15న విద్యార్థులకు బహుమతులను అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బిజినేపల్లి, ఆగస్టు 12 : మండలంలోని లట్టుపల్లి గ్రామం నుంచి గంగారం గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్‌ను మిట్యాతండా నుంచి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ రమేశ్‌నాయక్, ట్రాక్టర్ ఓనర్ అంజప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- తపాలా వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ భూమన్న

సమావేశంలో మాట్లాడుతున్న భూమన్న

నాగర్‌కర్నూల్, ఆగస్టు 12 : తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తపాలా వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ భూమన్న అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయ ఆవరణలో జిల్లా అధికారి సృజన్‌నాయక్ అధ్యక్షతన గ్రామీణ తపాలా ఉద్యోగుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా భూమన్న మాట్లాడుతూ తపాలా పథకాలు విస్తరించడంతోనే తపాలాశాఖ భవిష్యత్తు ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక తపాలా పథకం అందించాలన్నారు. తక్కువ ప్రీమియంతో రూ.10 లక్షల ప్రమాదబీమా అందిస్తున్నామన్నారు. తపాలాశాఖ జీవిత బీమా ప్రమాదబీమాలపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి చేయించాలన్నారు. తపాలా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆసరా పింఛన్లు, ఉపాధి చెల్లింపులు చేస్తున్నామన్నారు. తపాలా పథకాలు అందరికీ అందేలా గ్రామీణ తపాలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తపాలా బ్యాంకు మేనేజర్ ప్రసాద్, అహ్మద్‌ఖాన్, జగన్‌గౌడ్, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

'పోలీస్ ప్రజావాణి'కి పది ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 12 : సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పది ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రాంతాల అధికారులకు సమస్యలను రెఫర్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. న్యాయం చేయాలని ఒక ఫిర్యాదు అందగా, భూ పంచాయతీకి సంబంధించిన ఎనిమిది, భార్యాభర్తల పంచాయతీకి సంబంధించి ఒక ఫిర్యాదు అందాయి.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- డీఎస్పీ పల్లె శ్రీనివాస్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ పల్లె శ్రీనివాస్

అచ్చంపేటరూరల్, ఆగస్టు 12 : మత్తు పదార్థాల పట్ల యువత దూరంగా ఉండాలని, గంజాయి రహీత సమాజం కోసం ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ అన్నారు. సోమవారం డీవైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ యువజన సంఘాల ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాలను ఆరికడాదాం-సమాజాన్ని కాపాడాదాం' అనే పోస్టర్‌ను యువజన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశం వివిధ రంగాల్లో రాణించాంటే యువత, మేదస్సు నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు అజయ్‌యాదవ్, మహేశ్, రాము, సురేశ్, మహేశ్, కార్తిక్, నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

లింగాల, ఆగస్టు 12 : మండలంలోని మాడాపూర్‌లో సీహెచ్‌సీ లింగాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబట్‌పల్లి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వారం రోజులుగా గ్రామంలోని ప్రతి ఇంటిలో జ్వరాలు, టైఫాయిడ్, డెంగీ తదితర వ్యాధులతో బాధపడుతున్నారు. దీంతో లింగాల, అంబట్‌పల్లి ఆరోగ్యం కేంద్రాల వైద్యాధికారులు ప్రశాంత్, అనిల్ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 70 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రశాంత్, అనిల్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంచందర్, ఎంపీహెచ్ఏ మల్లేశ్, ఏఎన్ఎం ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

అచ్చంపేటటౌన్, ఆగస్టు 12 : అచ్చంపేట పట్టణంలోని అయ్యప్ప ట్రేడర్స్, సంకల్ప్ రిటైల్ స్టోర్‌లను సోమవారం తనిఖీ నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో పలు రికార్డులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా రైతులకు నాణ్యమైన ఎరువులను పంపిణీ విషయంలో యజమానులను అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరిపోను ఎరువులు ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

హిందూ సంఘాల నేతృత్వంలో బంద్ పరిపూర్ణం

రావూఫ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హిందువులు

అమ్రాబాద్, ఆగస్టు 12 : మండల కేంద్రంలో శ్రీవివేకానందయూత్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అరాచకాలను నిరసిస్తూ హిందూ సంఘాలు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో ఉన్న వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి బంద్‌ను పరిపూర్ణంగా నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని హిందువులు, అన్ని రాజకీయ పార్టీలు గ్రామంలోని అమరేశ్వరాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగ్లాదేశ్‌లో జరిగిన హింసలో చంపబడిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

అనంతరం విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల నాయకులు మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఉప తాసీల్దార్ రావూఫ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ హిందువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 12 : కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం సుభాషిని సోమవారం ప్రకటనలో కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల వరకు నిర్వహించే డయల్ డీఎం కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణం, మండలం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రయాణీకులు తమ సలహాలు, సూచనలు 99592 26292 నెంబర్‌కు తెలియజేయాలని ఆమె కోరారు.

ఖాళీలను భర్తీ చేయాలి

లింగాల, ఆగస్టు 12 : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కామన్ సీనియార్టి రూపొందించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తం, మాజీ మండలాధ్యక్షుడు రామస్వామి, పాండు గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

కోడేరు, ఆగస్టు 12 ; పాఠశాలలోని ప్రతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కాంప్లెక్స్ జీహెచ్‌ఎం సుధారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హరిజన వాడ ప్రాథమిక పాఠశాలను ఆమే తనిఖీ చేశారు. వివిధ రకాల రిజిస్టర్లను పరిశీలించారు. వంటకాలను పరిశీలించి నాణ్యతతో పాటు రుచికరంగా ఉండే విధంగా చూసుకోవాలని హెచ్‌ఎంకు సూచించారు.

నోట్‌పుస్తకాల పంపిణీ

అమ్రాబాద్, ఆగస్టు 12 : పదర మండలంలోని చిట్లంకుంట, ఇప్పలపల్లి గ్రామాల్లో జేఎన్టీయూ విద్యార్థులు, ఆవేర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్పోర్ట్స్ కిట్‌లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 120 మంది విద్యార్థులకు పుస్తకాలు, ఆట వస్తులను అందజేశారు. అలాగే ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేసి జేఎన్టీయూ విద్యార్థి సంఘం కన్వీనర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సంస్థ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, తాసీల్దార్ రామకోటి, ఎంపీడీవో బాలచంద్ర, సుజన్, ఏపీవో వెంకటయ్య, ఆవేర్ సంస్థ చైర్మన్ మాధవన్‌జీ, సంస్థ సభ్యుల బృందం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ చేస్తున్న అధికారులు

ఆరు మండలాలకు ఒకే ఎంఈవో

అచ్చంపేట : ఎంఈవోను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

అచ్చంపేట, ఆగస్టు 12 : కల్వకుర్తి మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న శంకర్‌నాయక్ సోమవారం అచ్చంపేట, ఉప్పునుంతల మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే శంకర్‌నాయక్ చారకొండ, వంగూరు, ఊర్కొండ మండలాలకు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకే అధికారికి ఆరు మండలాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. అచ్చంపేట ఎంఈవోగా పనిచేస్తున్న రామారావు ఉప్పల్‌కు బదిలీపై వెళ్లారు. అమ్రాబాద్ ఎంఈవో బాలకిషన్ పదర, బల్మూర్, లింగాల మండలాలకు అదనపు బాధ్యతలు చేపట్టారు. లింగాల ఎంఈవో చంద్రుడు బదిలీపై వెల్దండకు వెళ్లారు. ఆయన వెల్దండతోపాటు మరో నాలుగు మండలాలకు అదనపు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి పూర్తి చేసింది. అయితే ఎంఈవోలను కూడా బదిలీ చేసింది. కాగా ఖాళీగా ఉన్న ఎంఈవోల స్థానాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలే దు. దీంతో జిల్లాకు సరిపో ను ఎంఈవోలు లేనందున ఉన్నవారితోనే అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక అధికారికి 6 మండలాలు కేటాయించడంపై పర్యవేక్షణ ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం, ఉన్నతాధికారులే చెప్పాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఎంఈవోల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అచ్చంపేట, ఉప్పునుంతల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను యూటీఎఫ్ నేతలు కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలరాం, రాములు, లక్ష్మణ్, బిచ్యానాయక్, శంకర్, బాబురావు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 12 : తిమ్మాజిపేట ఎంఈవోగా భా స్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాసులు రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు బదిలీ కావడంతో బిజినేపల్లి ఎంఈవోకు అదనపు బాధ్యతలను అ ప్పగించారు. ఈ మేరకు ఆయన ఎంపీడీవో లక్ష్మీదేవి సమక్షం లో ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి సన్మానించారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.129 of 2024

Between
NEESTHAM CHITS (P) LTD., BR. Mahabubnagar ... Disputant
And
M. Rajitha and others ... Opponents

NOTICE

To
1) M. Rajitha D/o M. Thirupathaiah, aged 23 years, Occ: Self Employment, R/o H.no.12-145/3, Ramnagar Colony, Nagarkurnool town and Dist. 509 209
2) Babu Miya S/o Mahabub Ali, aged 55 years, Occ: Conductor No. E280940 of Nagarkurnool RTC Bus depot, R/o H.No.12-147/1, Ramnagar Colony, Nagarkurnool town and Dist. 509 209.
3) S. Srinivasulu S/o S. Kishtaiah, aged 50 years, Occ: Conductor No.237727 of RTC Bus Depot at Achampet, R/o H.No.21-162, Maruthinagar of Achampet Vg. & Mdl., Nagarkurnool Dist.
4) M. Thirupathaiah S/o M. Ramchandraiah, aged 46 years, Occ: Self Employement, R/o H.No. 12-145/3, Ramnagar Colony, Nagarkurnool town and Dist., 509 209. Opponents

Claim for Recovery of Rs.41,276/- (Rupees Forty one Thousand Two hundred Seventy six only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 24-08-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FARM PLOTS SALE
★ బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి|| 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వికటించిన వైద్యం

- కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ
- దవాఖాన ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

బాధితురాలు లలిత

అచ్చంపేటరూరల్, ఆగస్టు 12 : మండలంలోని బొమ్మనపల్లికి చెందిన కొంగర పెద్ద లింగమయ్య కూతురు లలితకు గర్భ సంచి ఆపరేషన్ వికటించింది. దీంతో ఆమెకు కడుపు నొప్పి రావడంతో వైద్యులు మళ్లీ సర్జరీ చేసినా చీము, నెత్తురు రావడంతో పట్టణంలోని శ్రీ బాలాజీ ప్రైవేట్ దవాఖాన ఎదుట బాధితురాలి బధువు లు సోమవారం ఆందోళన చేపట్టారు. బాధితురాలి కు టుంబ సభ్యులు తెలిపిన కథనం మేరకు లలితకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో అచ్చంపేట పట్టణంలోని శ్రీబాలాజీ ప్రైవేట్ దవాఖానలో డాక్టర్ బాల్‌సింగ్ గర్భసంచి ఆపరేషన్ చేశాడు. వారం రోజులకు కుట్లు విప్పడానికి రోగితో వెళ్లగా ఏడు కుట్లలో ఐదు కుట్లను విప్పి తర్వాత రెండు విప్పుతానని పంపించారని తెలిపారు. తాము ఇంటికి వెళ్లాకా రెండు కుట్ల నుంచి చీము, నెత్తురు వచ్చిందని వాటితోపాటు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని సోమవారం గ్రామస్తులు దవాఖాన ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాల్‌సింగ్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానలో (గైనాకలాజీస్టు) విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ విషయమై డాక్టర్ బాల్‌సింగ్‌ను వివరణ కోరగా రిపోటర్ల పట్ల దురుసుగా ప్రవర్తించి బొమ్మనపల్లికి చెందిన పేషెంట్ లలిత తరపున అటెండర్‌గా వచ్చారా అని ఎదురుగా ప్రశ్నించారు. లలితకు గర్బసంచిలో నాలుగైదు గడ్డలు కావడం వల్ల ఆపరేషన్ చేసి తొలగించమని ఆహార సమతుల్యత వల్ల, వాతావరణంలో మార్పుల వల్ల శరీరాన్ని బట్టి ఇనిస్పెక్షన్‌తో చీము, నెత్తురు రావడం సహజమన్నారు. చివరగా బాధిత కుటుంబ సభ్యులతో డాక్టర్ మాట్లాడుతూ రోగికి ఎమైనా ఆపరేషన్ అవసరమైతే గాంధీ, ఉస్మానియాలో తనకు తెలిసిన డాక్టర్లు ఉన్నారని ఉచిత సలహా ఇచ్చారని తెలిపారు.